# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 234 | వరంగల్ | శనివారం, 13 జూన్ 2026 | పేజీలు : 02




ఉపాధ్యాయుడిగా మారిన డీసీపీ రాజ మహేంద్ర నాయక్ | 2

# బాల హక్కుల ను కాపాడాలి

## తనిఖీలు.. బాల కార్మికుల రక్షణపై చర్యలు

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో, వివిధ శాఖల అధికారులు మరియు స్కోప్ స్వచ్ఛంద సంస్థల సమక్షంలో ఈరోజు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించారు . షాప్ యజమానులు, వ్యాపారవేత్తలు, హోటల్ యజమానులు పాల్గొని బాల కార్మికత్వ నిర్మూలనపై చర్చించారు. సహాయ కార్మిక అధికారి కుమారస్వామి మాట్లాడుతూ, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని, ఇది పిల్లల భవిష్యత్తును నాశనం చేసే చర్య అని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాల కార్మికత్వాన్ని అరికట్టేందుకు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక శాఖ అధికారి ప్రతి సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ వెల్ఫేర్ ఫండ్, అదేవిధంగా సంస్థ లైసెన్స్ తప్పనిసరి ఉండాలని పేర్కొన్నారు.అక్సెస్ జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మికత్వాన్ని గుర్తించినప్పుడు వెంటనే 1098 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు పోకల లింగయ్య, పెద్ది వెంకటనారాయణ గౌడ్, పజ్జురు గోపయ్య, జయహరి,షాప్



యజమానులు ఇకపై బాల కార్మికులను పనిలో పెట్టుకోమని హామీ ఇచ్చారు. బాలల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తు కోసం అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు.జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారులు ప్రణయ్, రంజిత్ , చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) నాగరాజు మరియు స్కోప్ సంస్థ సిబ్బంది అశోక్, లావణ్య పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి లేబర్ అడ్డా,రైల్వే స్టేషన్లు,ఇటుక బట్టిలు,హోటళ్లు, దుకాణాలు ,గ్యారేజీలు, ఇతర వ్యాపార కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.అలాగే బాల కార్మికులను నియమించుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పల మండలాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. వాహనంతోపాటు ధాన్యం విక్రయానికి వచ్చిన రైతులతో ముచ్చటించారు. రైతులు తమ గూడులు తెలియజేశారు. ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకపోవడంపై దయాకర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. అధైర్యపడోద్దని రైతులకు ధైర్యం ఇచ్చారు. రహదారుల వెంబడి ధాన్యం వాహనాలు పెద్ద సంఖ్యలు పేరుకుపోయాయని వాపోయారు. కొనుగోలను వేగవంతం చేయాలని కోరారు.


## WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | శనివారం, 13 జూన్ 2026



# ఉపాధ్యాయుడిగా మారిన డీసీపీ


**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ పట్టణం లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ గారు ఉపాధ్యాయుడిగా చాక్‌పీస్ చేతబట్టి బోర్డుపై రోడ్ సేఫ్టీ అంశాలను రాస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్, ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇంట్లో గుర్తు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నారులు కూడా ఈ విషయంలో అవగాహన పెంచుకుని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి బాగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని వారి విద్యాభివృద్ధికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు సాంబమూర్తి శర్మ (అయ్యగారు), శివాజీ ఫౌండేషన్ సభ్యులు ప్రభాకర్, సిరిపురం వినయ్, మామిడాల భరత్,హర్షిత్, శీలం గణేష్,వినీత్, సాయి తేజ, ములుగు ఆకర్ష, పంతం సాయి ప్రసాద్,సందీప్, వినీత్, దిలీప్, కిరణ్, శ్రీకాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతపై చిత్తశుద్ధి లేదు

■ **టీపీసీసీ మెంబర్ లక్ష్మీనారాయణనాయక్**

**పాలకుర్తి వాణి, జనగామ :** మహిళా సాధికారత పేరుతో ప్రచారం చేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జనగామలో మీడియాతో మాట్లాడారు. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పే బీజేపీ ప్రభుత్వం, మహిళా నాయకురాలికి అవకాశం రాకుండా చేయడం విడ్డూరమన్నారు. మహిళా సాధికారతపై కేంద్ర ప్రభుత్వం చెప్పే మాటలకు, తీసుకుంటున్న చర్యలకు సంబంధం లేదని విమర్శించారు. మీనాక్షి నటరాజన్‌కు రాజ్యసభ సభ్యురాలిగా అవకాశం లభించే పరిస్థితులు ఉన్నప్పటికీ ఆమె నామినేషన్ తిరస్కరణ పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. రాజ్యాంగంపై నిజమైన గౌరవం ఉంటే రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, పోటీ చేసిన 24 మంది అభ్యర్థుల అఫిడవిట్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో పరిశీలించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను సమర్థించలేక కొందరు బీజేపీ నాయకులు కాంగ్రెస్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మహిళల హక్కులు, గౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు. గత 12 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రచారానికే పరిమితమైందని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతుల సమస్యలు, ఆర్థిక భారాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రచారం కంటే ప్రజా సమస్యల పరిష్కారంపైనే దృష్టి సారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



# సర్పంచుల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాలు, మార్గదర్శకత్వంలో పాలకుర్తి మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పరస్పర అవగాహనతో, గ్రామాల అభివృద్ధి మరియు స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా ఈ ఎన్నికలను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా చెన్నూరు గ్రామ సర్పంచ్ కారుపోతుల శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శాతపురం సర్పంచ్ లోన శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలుగా వావిలాల సర్పంచ్ ఇల్లబెల్లి విమల, కోశాధికారిగా హట్యతండ సర్పంచ్ బిక్ష లను ఏకగ్రం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం కమిటీ తో కలిసి నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం సర్పంచుల మధ్య సమన్వయాన్ని, బలోపేతం చేస్తామన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతం ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. దీంతో పాలకుర్తి మండల సర్పంచుల ఫోరం మరింత బలోపేతమై గ్రామాల అభివృద్ధికి వేదికగా నిలుస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాలవికాస తో ఆదర్శ గ్రామ నిర్మాణ సభ

**ఈదురి వసంత, బాల వికాస సీనియర్ కోఆర్డినేటర్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శుక్రవారం బాలవికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం పై గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చెరిపెల్లి మమత అధ్యక్షత వహించగా బాల వికాస ఆదర్శ గ్రామ పంచాయతీల సీనియర్ కోఆర్డినేటర్ వసంత మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సరఫరా, చెరువుల పూడికతీత , వితంతు పెన్షన్లు వంటి సామాజిక కార్యక్రమాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఎటువంటి అభివృద్ధి పని అయినను ప్రజల భాగస్వామ్యం తోడ్పాటు పై ఆధారపడి ఉంటుందని అన్నారు. అనంతరం తిరుమలగిరిలో వివిధ అభివృద్ధి పనులపై కమిటీలు వేశారు.అన్ని కమిటీలు కలిపి సమన్వయ గ్రామాభివృద్ధి కమిటీ వేశారు. అధ్యక్షులుగా కూటికంటి రాజు, ఉపాధ్యక్షులుగా కే. కరుణాకర్, కార్యదర్శిగా ఉప్పునూతుల రేణుక. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, బాలవికాస కోఆర్డినేటర్లు రాజకుమార్, వినయ్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజు, మహిళా సంఘాల అధ్యక్షులు బక్క రమా, మహిళా సంఘాల సి ఏ యు. పుష్ప, ఆశా కార్యకర్త ఈర్ల ఉపేంద్ర, మాజీ ఉపసర్పంచ్ లు, సర్పంచులు పాల్గొన్నారు .






Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341